

# సంఘర్షణ

**సెంట్రల్ స్టేషన్** వదలటానికి సిద్ధంగా ఉన్న గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ కెనడియన్ ఇంజన్ జూన్ నెల మధ్యాహ్నపు ఎండ తీవ్రతకు తట్టుకోలేనట్టుగా గోండుపెట్టింది.

ఇంజన్ సమీపంలోని ఫస్ట్‌క్లాస్ కూపే కంపార్ట్‌మెంటులో గేటు పట్టుకుని నించున్న శేఖరం గుండెలు ఆ కూతకు దడదడమన్నాయి. అతని ఎదురుగా ప్లాట్‌ఫారం మీద ఉన్న బంగారయ్య బొంగురుపోయిన గొంతుతో "రైలు బయలుదేరుతున్నట్టుంది. జాగ్రత్త. క్షేమంగా చేరినట్టు వైరివ్వు. టెలిగ్రామ్ వచ్చేవరకూ నాకు మనశ్శాంతి ఉండదు" అన్నాడు.

"అలాగే" అని శేఖరం ప్లాట్‌ఫారం వైపు ఓసారి పరిశీలనగా చూశాడు. చేతిలో తోలు సంచీతో ఒక వ్యక్తి హడావుడిగా రెండు మూడుసార్లు తను ఉన్న కంపార్ట్‌మెంటులోకి కిటికీ అద్దంలో నుంచి తొంగి చూసి కొద్ది దూరంలో జెండా పట్టుకుని నించున్న గార్డు వైపు వెళ్ళాడు. అదేమీ గమనించని బంగారయ్య, "దీపావళికి నెలరోజులు సెలవుతీస్తారనుకుంటాను. తప్పక వస్తావు కదూ?" అన్నాడు. కొత్త వ్యక్తిని పరికిస్తున్న శేఖరం బంగారయ్య వైపు చూడకుండానే "ఊ." అన్నాడు. అతని దృష్టి ఆ నూతనవ్యక్తి మీదనే కేంద్రీకృతమయి ఉంది. అతను గార్డుతో తను ఉన్న కంపార్ట్‌మెంటు వైపు చూపిస్తూ ఏమిటో మాట్లాడుతున్నాడు. కొద్ది క్షణాల తర్వాత వారిద్దరూ అటువైపు రావటం చూసిన శేఖరానికి కొంచెం భయంవేసింది. కాని ఇంతలో గార్డు విజిల్ ఇచ్చి జెండా ఊపుతూ తన పెట్టెలోకి వెళ్ళిపోయాడు. కొత్తవ్యక్తి తన కంపార్ట్‌మెంట్ దగ్గరకు రావటంవల్ల, శేఖరం లోపలికి వెళ్ళి తన బెర్తు మీద కిటికీ దగ్గరగా కూర్చున్నాడు. రైలు కదలటంతో అతను కూడా లోపలికి ప్రవేశించాడు. బంగారయ్య చెయ్యి ఊపుతూ ప్లాట్‌ఫారం మీదనే నిలబడిపోయాడు.

కంపార్టుమెంటులో శేఖరం, కొత్తగా వచ్చిన పెద్దమనిషీ మాత్రమే ఉన్నారు. అతను శేఖరం వైపు చూసి నవ్వుతూ, ఇంగ్లీషులో "ఎంతదాకా వెళ్ళుతున్నారు?" అని ప్రశ్నించాడు.

"అలహాబాద్ దాకా" అని క్లుప్తంగా సమాధానం చెప్పాడు శేఖరం. అతని చేతిలో ఉన్న తెలుగు పత్రికను గమనించిన పెద్దమనిషి, "ఓ, మీరు కూడా తెలుగువారేనా?"

ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరివల్ల, అంతో ఇంతో సహాయం పొందని వాడు ప్రపంచంలో ఉండడు. కృతజ్ఞతాభావంతో సతమతం కానివాడూ ఉండడు. కాని ఆ భావానికి ఏ విధంగా రూపకల్పన చేసుకోవాలో తెలిసినవాడు మాత్రం కానరాడు పొరపాట్లు అధికంగా జరగడానికి ఇదే ముఖ్యకారణం కావచ్చు.

అంటూ, బెర్తు చివర పెట్టిన పెట్టెను చూపి, "మీకేమీ అభ్యంతరం లేకపోతే ఈ పెట్టెను కిందపెట్టి కాస్సేపు ఇక్కడ కూచుంటాను" అన్నాడు. "తప్పకుండా" అని శేఖరం పెట్టెను కిందికి దించే ప్రయత్నంలో నిమగ్నుడయినాడు. నూతన వ్యక్తికూడా అతనికి సహాయ పడుతూ, "చాలా బరువుగా ఉందే! ఏమున్నాయండీ, ఇందులో?" అని అడిగాడు.

"పుస్తకాలూ, అవీ." కొంచెం తడుము కుంటూ చెప్పాడు శేఖరం.

"అయితే మీరు అలహాబాదులో...." అని అర్ధోక్తిలో అన్న అతని మాట అందుకుని, "ఎమ్. ఏ. చదవటానికి వెళ్తున్నానండీ" అంటూ "మీ పేరేమిటండీ?" అని ప్రశ్నించాడు శేఖరం.

"మూర్తి. పొలిటిక్స్‌లో మునిగిపోయి ఉన్నాను. తీరికే ఉండదు. అనుకోకుండా ఢిల్లీలో ఒక మీటింగుకు హాజరు కమ్మని కబురు వచ్చింది. వెళ్ళక తప్పదు. ఆఖరి క్షణంలో ఎవరో రిజర్వేషన్ కాన్సిల్ చేసుకో బట్టి నాకు ఆ బెర్తు దొరికింది" అన్నాడు మూర్తి. "మరి మీ పేరో?"

"చంద్రశేఖర్."

"బంగారయ్యగారు మీకు బంధువులా?"

శేఖరం ఆశ్చర్యంగా ముఖంపెట్టి, "దూరపు బంధువు. మీకు ఆయనతో పరిచయం ఉందా?" అన్నాడు.

"అఫ్‌కోర్స్. నేనెవరో ఆయనకి తెలియ దనుకోండి. కాని మద్రాసులో అంత పేరు పడ్డ వాచ్‌డీలర్, ఆయనే తెలియకపోతారా? వారి షాప్‌లో ఎక్కడా దొరకనివీ, ఎంతో ఖరీదైనవీ గడియారాలు చాలా చవకంగా దొరుకుతాయంటారు కదా?"

శేఖరం ముఖం కొంచెం వెల్లబడింది. సంభాషణ మరోవిధంగా మారితే బాగుండు ననిపించింది అతనికి. ఇంతలో మూర్తి మళ్ళీ, "ఎమ్. ఏ.లో మీ సబ్జక్ట్ ఏమిటి?" అని అడిగాడు.

"పొలిటికల్ సైన్స్."

"ఆహా! అయితే నా సబ్జక్టే నన్నమాట? మరి ఏమేం పుస్తకాలు తీసుకెళ్తున్నారో కాస్త చూపిస్తారా? మళ్ళీ పాత పుస్తకాలు ఓసారి తిరగేసినట్టూ ఉంటుంది. దూర ప్రయాణంకదా? రైల్లో కాలక్షేపం చేసినట్టూ అవుతుంది."

శేఖరం ఒక్కసారి గతుక్కుమన్నాడు.

# సంఘర్షణ

తన కిప్పుడు గత్యంతరం ఏమిటి? పెట్టె తెరిస్తే తన పరువు పోదూ? ఈ పరిస్థితి నుంచి తప్పుకోవట మెలా? అతనికి ముఖ మంతా చెమటలు పట్టాయి. అయినా వెంటనే తేరుకుని పాంటు జేబులు రెండూ తడిమి చూసుకొని పెట్టెతాళం చెవులు కనిపించ నట్టూ, తను ఎక్కడో పెట్టి మరిచిపోయి నట్టూ ముఖంపెట్టి, బెర్తు మీద పరిచిన హోల్డాల్ అటూ, ఇటూ చూసి "తాళం కనిపించటం లేదండీ. హడావుడిగా రావటంలో ఎక్కడో పెట్టి మరిచిపోయాను. తరువాత తీరుబడిగా చూపిస్తాను" అన్నాడు.

మూర్తి ముఖం కొంచెం ముడుచుకొని, "అలాగే. తొందరేం?" అని, తను తెచ్చుకున్న పుస్తకం తీసి చదవటం ప్రారంభించాడు. శేఖరం కిటికీ అద్దంలో నుంచి బయటికి చూస్తూ కూర్చున్నాడు. రైలు వేగంగా పోతూంది. అతని మనసులో ఆలోచనలు కూడా రైలువేగంతో సమానంగా పోటీ పడుతున్నాయి. మరి కాస్సేపటికి మూర్తి తన బెర్తుమీదికి పోయి పడుకున్నాడు. అలా ఆలోచిస్తూ, కూర్చున్నవాడు కూర్చున్నట్టే నిద్రపోయాడు శేఖరం.

రాత్రి ఎనిమిదిన్నరకు రైలు విజయవాడ చేరింది. ప్రయాణికుల కోలాహలంతో శేఖరానికి మెలుకువ వచ్చి మూర్తి బెర్తు వైపు చూచాడు. అతను అక్కడ లేకపోవటంవల్ల భోజనానికి బయటికి వెళ్ళి ఉంటాడనుకున్నాడు. అంతలో డైనింగ్‌కార్ నుంచి సప్లయర్ అతనికి భోజనం తేవటంవల్ల అది కానిచ్చి కూర్చు న్నాడు. కాస్సేపటికి మూర్తి మర్నాటి పేపరుతో ప్రత్యక్షమై, "భోజనం చేశారా?" అని ప్రశ్నించాడు. అయిందన్నట్టు తల ఊపాడు శేఖరం. రైలు కదులుతూ ఉండటంవల్ల మూర్తి కూడా లోపలికి వచ్చి కూర్చుని తను తెచ్చిన పేపరు మడతలు విప్పాడు.

"ఈవార్త చూశారా? బొంబాయిలో ఎక్సైజ్ డిపార్టుమెంటు అధికారులు ఐదంతస్తుల భవనంపై అర్ధరాత్రి దాడి జరిపి, పదకొండువేల తులాల దొంగ బంగారం, లక్ష రూపాయల విలువగల విదేశ ద్రవ్యం, రెండువేల స్మగుల్డ్ గడియారాలు పట్టుకున్నారట! ఒక పక్క నాయకులు ప్రభుత్వానికి అన్నివిధాలా చేయూత నిచ్చి శత్రువులను ఐకమత్యంతో ఎదుర్కొని పార ద్రోలమనీ, దేశపు ఆర్థిక స్థితిని వృద్ధి చేయటానికి సహాయ పడమనీ ఉద్బోధిస్తూంటే; మరోపక్క దేశద్రోహులు తమ స్వార్థంకోసం శత్రువుల ఏజంట్లతో లాలూచీ అయి, ప్రభుత్వానికి పక్కలో బల్లెంగా తయారయారు. దేశం ఇంతటి అత్యవసర పరిస్థితిలో ఉన్నా, ఇటువంటి పనులకి పూనుకున్న ఈ నీచ పురుషులని ఏం చేస్తే పాప మంటారు?"

పత్రికలో వార్త చదివి, ఉద్రేకంతో మాట్లాడుతున్న మూర్తి వైపు పాలిపోయిన ముఖంతో చూస్తూ ఉండటం తప్ప శేఖరం మరేమీ చేయలేకపోయాడు. అతని అంతరాత్మ ఘోషించసాగింది. మూర్తి అన్న ప్రతిఒక్క మాటా అతనికి శూలపు పోటుగా తగిలింది. అతనికి తను కాలేజీలో 'డిబేటింగ్ సొసైటీ' లో చేసిన ప్రసంగాలు గుర్తు వచ్చాయి. అప్పటి తన ఆదర్శ భావాలు కళ్ళ ముందు కనిపించాయి. తనూ అప్పుడు ఇదే రీతిగా ఉపన్యాసాలు ఇచ్చాడు. ఇటువంటి నేరాలు చేసిన ప్రతిఒక్కరినీ ప్రజలందరి సమక్షంలో లాఠీలతో చావమోదితేకాని భారత దేశంలో లంచగొండితనం, బ్లాక్ మార్కెటింగ్ రూపుమాసిపోవనీ, ప్రతిఒక్కరూ నిజాయితీగా బతికితే దేశం సర్వతోముఖంగా అభివృద్ధి కాగలదనీ ఏమేమో అన్నాడు. ఇప్పుడు తను చేస్తున్న పని ఏమిటి? అప్పుడు అంతటి ఆవేశంలో, ఎంతో ఆదర్శంగా పలికిన పలుకులు ఈనాడు తనెలా మరిచిపోయి ప్రవర్తిస్తున్నాడు? ఇందుకు తన ఆర్థిక వ్యవస్థ కారణమా? కేవలం, డబ్బుకు లొంగిపోయి, తన ఆదర్శాలు బలిపెట్టవలసి వచ్చిందా? లేకపోతే, ఒక మనిషి ఆపదలో ఆదుకున్నందుకు కృతజ్ఞతగా తన జీవితాన్నే నాశనం చేసుకోవాలా? అతనిలో దుఃఖం కట్టలు తెంచుకు వచ్చింది. ఒక్కసారి తన గతజీవితంలోకి తొంగి చూసుకున్నాడు.

"చూడండి, ఈనాడు దేశంలో ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ధరలను అదుపులోకి తేవటానికి ప్రభుత్వం తన శాయ శక్తులా ప్రయత్నిస్తోంది. అధికోత్పత్తికి అన్నివిధాలా కృషి చేస్తూంది. ఆనకట్టలు నిర్మిస్తోంది; ఎరువుల తయారీకి కర్మాగారాలు నెలకొల్పుతోంది. ఇదికాక పై దేశాలనుంచి ఆహార ధాన్యాల దిగుమతికి అనేక విధాల ప్రయత్నిస్తోంది. ఇటువంటి సమయంలో దేశక్షేమంకోసం — కేవలం ధనార్జనకోసమూ లాభదృష్టితోనూ కాక, ప్రజాక్షేమంకోసం వర్తకుల సహాయం అర్థిస్తోంది. అయినా ఈ స్వార్థపరులు ధన ధాన్యాలను దాచిపెట్టి ప్రజలకీ, ప్రభుత్వానికీ చిక్కులు కలిగిస్తూనే ఉన్నారు. ఇటువంటివారిని ఏం చేస్తే బుద్ధి

ప్రభాకర్

వస్తుంది? మనదేశం ఎప్పటికి బాగు పడుతుంది?" ఆవేశంలో అంటున్న మూర్తివైపు కళ్ళప్పగించి చూస్తున్నాడు శేఖరం. అకస్మాత్తుగా తన మాటలు చాలించి, "క్షమించండి, ఉద్రేకంలో ఏమంటున్నానో నాకే తెలియటం లేదు. మీకు తలనొప్పిగా ఉన్నట్టుంది" అన్నాడు మూర్తి.

"అబ్బే, ఎంతమాత్రం లేదు. మీరు ఉన్నమాట అంటున్నారు" అన్నాడు శేఖరం.

మరి కాస్సేపు పేపరు తిరగేసి, మూర్తి తన బెర్తుమీదికి వెళ్ళి పడుకున్నాడు.

శేఖరం పక్కమీద వాలి, నిద్రపోదామని ప్రయత్నించాడు. కాని అతనికి నిద్ర వచ్చే సూచన లేనీ లేదు. అతన్ని మనోవేదన పట్టి పీడిస్తున్నది. తను ఎంత ఆదర్శవంతంగా బతకాలని కలలు కన్నాడు! అవన్నీ తను పేదరికం అనుభవించటంవల్ల కలిగిన భావాలేనా? ఇప్పుడు చేతుల్లోకి డబ్బు సమృద్ధిగా రావటంతో తన అభిప్రాయాలే మారి పోయాయా?

రైలు చీకటిని చీల్చుకుంటూ పోతూనే ఉంది. శేఖరం తలలో ఆలోచనలు ఈగలలాగా ముసురుతూనే ఉన్నాయి. అర్ధరాత్రి దాటినా నిద్రపట్టటమే లేదు. ఆలోచనల వేడితో అతను అటూ, ఇటూ అశాంతిగా పొర్లుతూనే ఉన్నాడు.

'తను ఎందుకు చచ్చిపోకూడదు?'

అకస్మాత్తుగా అతనిలో ఆ ఆలోచన ప్రవేశించింది. అవును. తను తలపెట్టిన పాడు పనికి, ఒడిగట్టిన పాపానికి ప్రాయశ్చిత్తం, పరిష్కారం తను చచ్చిపోవటమే! ఇంతటి అశాంతితో తను బతకలేడు. బతికినా తనకు తృప్తి ఉండదు. ఎలాగూ ఇక తను నిష్కళంకంగా జీవించలేడు. నీతిమాలిన బతుకు బతికి ప్రయోజనమేమిటి?

తను మరణించటానికి ఇంతకన్నా మంచి అవకాశం మరి లభించదు. తను ఆత్మహత్య చేసుకున్నట్లు కూడా ఎవరికీ తెలియదు. ప్రమాదవశాత్తు మరణించినట్లు అందరూ భావిస్తారు. మూర్తి మంచి నిద్రలో ఉన్నట్టున్నాడు. తలుపు తెరుచుకుని ఒక్కసారి కిందికి దూకేస్తే తన ఈ అశాంతి ఇంతటితో ఆఖరు!

శేఖరం పక్కమీదనుంచి వెర్రి ఆవేశంతో లేచి తలుపును ఒక్క ఊపులో లాగాడు. బలంగా లాగటంవల్ల కొద్దిగా శబ్దం చేస్తూ తెరుచుకుంది. బయట చిమ్మచీకటిగా ఉంది. రైలు అతివేగంగా పోతున్నది. శేఖరం పిచ్చిగా, ఆవేశంతో చీకట్లోకి చూస్తూ తనలో తనే నవ్వుకుంటున్నాడు.

ఒక్కసారి కళ్ళు మూసుకొని కిందికి దూకేస్తే తనకీ లోకంతో సరి. తన కష్టాలన్నీ గట్టెక్కుతాయి. తను తలపెట్టిన పాపం తనకు సంక్రమించదు. తను అపరాధి కాడు. తనకు ఏమాత్రమూ కళంకం అంటదు. తను ఇదివరకటి ఆదర్శవంతుడే అవుతాడు. తను నిరపరాధి, నీతిమంతుడు, నిజాయితీపరుడు.

ఒకటి ... రెండు ... మూడు ...

శేఖరం ముందుకు తూగిపోయాడు. ఇంతలో వెనకనుండి ఒక చెయ్యి బలంగా అతని షర్టు పట్టుకుంది. శేఖరం నిర్విణ్ణుడయ్యాడు. మూర్తి శేఖరాన్ని బలంగా వెనక్కు లాగి, ఉద్రేకంతో చెంపమీద గట్టిగా కొట్టాడు. అతని ఉద్రేకమంతా అతని కళ్ళలోనే ప్రతిబింబిస్తున్నది.

"రాస్కెల్! స్మగ్లర్! దొరికిపోయానని దూకి పారిపోదామనుకుంటున్నావా?" మళ్ళీ ఒకసారి అతని చెంపమీద గట్టిగా చరిచాడు మూర్తి.

శేఖరం నిశ్చేష్టుడయ్యాడు. అతని నోట మాట రాలేదు.

"నేనెవరో తెలుసా? సి. ఐ. డి. ని. స్పెషల్ బ్రాంచ్ సి. ఐ. డి. ని. బంగారయ్య చేసే దొంగవ్యాపారం ప్రభుత్వ దృష్టికి వచ్చి, ఎన్‌క్వైరీకి పంపించారు నన్ను. పదిహేనురోజుల బట్టి అతన్నీ, అతని వ్యాపారాన్నీ అనుసరిస్తూనే ఉన్నాను. ఈ రోజు మీ ప్రవర్తనను అనుమానించే మిమ్మల్ని వెంటాడాను. ఇప్పుడు నీ బండారం బయట పడిందని పిరికిపందలాగా పారిపోదామని ప్రయత్నిస్తున్నావు కదూ? ఈ మూర్తి చేతిలో చిక్కినవాడు ఎన్నటికీ బయటపడలేడని తెలుసుకో, స్కౌండ్రల్!"

"క్షమించండి. నేనైతే స్మగ్లర్నే. కాని నేనిప్పుడు పిరికిపందలాగా పారిపోదామని




పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీసరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లాగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభ నష్టములు జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయములో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1—25 న. పై.లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం.) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయువిధానంకూడా తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మీరు పంపిన భోగట్టా మీకు తృప్తిగాలేనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.W.P.) P.B. 26, Jullundur City.**

అన్ని విధములా దివ్యమైనది

లోమ



పిసాంలోమ హేపేర్ వలె ట్యూబ్ లోను లభించుచున్నది.

మీ శిరోజములను నలుపు చేయును, పోషించును మరియు సొగసుగా పెంచును యౌవనవంతముగా మెరయుచూ పట్టువలె మృదువుగా వుంచును

సోల్ ఏజెంట్లు మరియు ఎగుమతిదారులు:
ఎమ్. ఎమ్. ఖంభట్‌వాలా
రాయపూర్, అహమదాబాద్-1. (ఇండియా)
ఏజెంట్లు: పి. నరోత్తమ్ అండ్ కం., బొంబాయి-2.

TEL

మెస్సర్స్: సిటీఫార్మా డిస్ట్రిబ్యూటర్లు, రామగోపాల్ వీధి, విజయవాడ.

మాత్రం ప్రయత్నించలేదు.'' నిర్లిప్తంగా అన్నాడు శేఖరం.

''మరి?''

''నాకి జీవితంపైన విరక్తి పుట్టింది. నేను మరణించడానికి నిశ్చయించుకున్నాను.''

''దొరికిపోయానని తెలుసుకొనా?'' ఏవ గింపుగా చూసి అడిగాడు మూర్తి.

''కాదు. మీరు సి. ఐ. డి. అయినట్లూ, నన్ను అనుమానించి వెంటాడుతున్నట్లూ నాకీక్షణంవరకూ, మీరు చెప్పేదాకా తెలియనే తెలియదు.''

అతని వైపు ఆశ్చర్యంగా చూశాడు మూర్తి.

''మరి ఎందుకు, మరణించటం?''

''నేను ఈ స్మగ్లింగ్‌లోకి దిగటం ఇదే

## సంఘర్షణ

ప్రథమం. నాకు ఈ వృత్తిపట్ల ఏమాత్రం అభిలాష లేదు. కేవలం ఆర్థిక పరిస్థితులవల్లా, మరికొన్ని కారణాలవల్లా ఇష్టం లేకపోయినా ఈ పనికి పూనుకోవలసి వచ్చింది. కానీ అందుకు నా మనసు అంగీకరించలేకపోయింది. ఆ సంఘర్షణ ఫలితంగానే నేను మరణించ దలుచుకున్నాను.''

మూర్తి ముఖం ఒక్కసారి నిర్మల మయింది. శేఖరం కథ తెలుసుకోవాలన్న కుతూహలం అతనిలో బలంగా కలిగింది.

''చూడు, మిస్టర్ శేఖరం, నువ్వింకా కుర్రవాడివి. జీవితమంటే నీకు పూర్తిగా తెలియదు. పరిస్థితుల వత్తిడివల్ల నువ్వీ పనికి పూనుకున్నా, నీ అంతరాత్మ నిన్ను ఈ పనినుండి తప్పించ గలిగినందుకు సంతోషిస్తూ నీ నిజాయితీకి నిన్ను అభినందిస్తున్నాను. నీవల్ల ఏ తప్పూ లేదని నాకు నమ్మకం కుదిరితే నాకు చేత నైన సహాయంచేసి, నిన్ను ఈ ఆపదనుండి తప్పించగలను. నీకు అభ్యంతరం లేకపోతే నీ కథ పూర్తిగా వివరించగలవా?'' అను నయంగా అన్నాడు మూర్తి.

శేఖరం విషాదంగా నవ్వి ప్రారంభించాడు.

(తరువాయి 63 వ పేజీలో)

అనన్య సామాన్య ప్రచారం
గల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక







